శ్రీ సూక్తమ్ - భావార్థముతో.



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీమహాలక్ష్మీ సూక్తము

అస్య శ్రీ మహాలక్ష్మీ సూక్త మహామంత్రస్య విష్ణు ఋషిః
అనుష్టుప్ ఛందః - మహాలక్ష్మీర్దేవతా - హ్రాం బీజం - హ్రీం శక్తిః -
హ్రూః కీలకమ్ - శ్రీ మహాలక్ష్మీ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగః॥

(ఓం హ్రాం హ్రీం ఇత్యాదినా - కర-హృదయాది న్యాసః।)

కరన్యాసం:

ఓం హ్రాం తత్సవితుః బ్రహ్మాత్మనే అంగుష్ఠాభ్యాం నమః
(రెండుఅరచేతులలో చూపుడు వ్రేలితో బొటనవ్రేలును క్రిందినుండి పైకి తాకవలెను)
ఓం హ్రీం వరేణ్యం విష్ణ్వాత్మనే తర్జనీభ్యాం నమః
(రెండుఅరచేతులలో బొటన వ్రేలితో చూపుడు వ్రేలును క్రిందినుండి పైకి తాకవలెను)
ఓం హ్రూం భర్గో దేవస్య రుద్రాత్మనే మధ్యమాభ్యాం నమః
(రెండుఅరచేతులలో బొటన వ్రేలితో మధ్య వ్రేలును క్రిందినుండి పైకి తాకవలెను)
ఓం హ్రైం ధీమహి సత్యాత్మనేఅనామికాభ్యాం నమః
(రెండుఅరచేతులలో బొటన వ్రేలితో ఉంగరపు వ్రేలును క్రిందినుండి పైకి తాకవలెను)
ఓం హ్రౌం ధియో యోనః జ్ఞానాత్మనే కనిష్ఠికాభ్యాం నమః
(రెండుఅరచేతులలో బొటన వ్రేలితో చిటికెన వ్రేలును క్రిందినుండి పైకి తాకవలెను)
ఓం హ్రః ప్రచోదయాత్ సర్వాత్మనే కరతల కరపృష్ఠాభ్యాం నమః
(కుడిచేతి వ్రేళ్ళతో ఎడమచేతి వ్రేళ్ళను, ఎడమ చేతి వ్రేళ్ళతో కుడిచేతి వ్రేళ్ళను తుడుచుకొనవలెను)

అంగన్యాసం:

ఓం హ్రాం తత్సవితుః బ్రహ్మాత్మనే హృదయాయ నమః.
(కుడిచేతివ్రేళ్ళతో హృదయమును తాకవలెను)
ఓం హ్రీం వరేణ్యం విష్ణ్వాత్మనే శిరసే స్వాహా
(కుడిచేతివ్రేళ్ళతో శిరస్సును తాకవలెను)
ఓం హ్రూం భర్గో దేవస్య రుద్రాత్మనే శిఖాయై వషట్
(కుడిచేతివ్రేళ్ళతో శిఖను తాకి ఎడమ అరచేతిలో కొట్టి శబ్దము చేయవలెను)

13వ పేజీ చూడుము.

శ్రీ సూక్తం - భావార్థముతో.

01. హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణ రజతస్రజామ్।
చన్ద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆ వహ॥ (మమావహ)

01. ఓ అగ్నిదేవా! మేలిమి బంగారు ఛాయగలది, విష్ణుపత్ని, బంగారు మరియు వెండి పుష్పహారాలను అలంకరించుకొన్నది, చంద్రుని వలె మనస్సునకు ఆహ్లాదాన్ని కలిగించునట్టి మహాలక్ష్మిని నా నిమిత్తం ఆవాహన గావించు (ఆహ్వానించు).

02. తాం (మావహ)మ ఆవహ జాతవేదో లక్ష్మీమనపగామినీమ్।
యస్యాం హిరణ్యం విన్దేయం గామశ్వం పురుషానహమ్॥

02. ఓ అగ్నిదేవా! ఎవరి కృపాకటాక్షంతో నేను బంగారు, గోవులు, గుర్రాలు మరియు బంధువులను సంప్రాప్తించుకొంటానో, ఆ మహాలక్ష్మిని నా నిమిత్తం ఆవాహన గావించు (ఆహ్వానించు): ఆమె నా వద్దనుండి విడిపోనట్లు చూడు!

03. అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాద(ధ) ప్రబోధినీమ్।
శ్రియం దేవీముపహ్వయే శ్రీర్మా దేవీ (ర్జు)జుషతామ్॥

03. నేను శ్రీదేవిని ప్రార్థిస్తున్నాను, ఎవరు కదులుతుంటే ముందు గుర్రాలు మరియు రథాలు వస్తూ తన శోభను తెలియజేయునో, ఎవరిని ఏనుగుల యొక్క ఘీంకారములు మేలుకొలుపునో, ఆ శ్రీదేవి నన్ను సంతోషపరచు గాక!

04. కాం సోఽస్మితాం హిరణ్య ప్రాకారా మార్ద్రాం జ్వలన్తీం తృప్తాం తర్పయన్తీమ్।
పద్మే స్థితాం పద్మవర్ణాం తామిహోపహ్వయే శ్రియమ్॥

04. ఆనంద స్వరూపిణి చిరుదరహాసంతో. బంగారు ఛాయకలది మరియు బంగారు కోటలో వసించునది, కరుణాస్వరూపిణి, దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నది,

తృప్తిని పొందినది మరియు తృప్తిని ప్రసాదించునది భక్తుల హృదయ పద్మాలనే తన శాశ్వత పథంగా చేసుకొన్నది, పద్మమువంటి ఛాయకలదైన శ్రీదేవిని ప్రార్థిస్తున్నాను.

05. చన్ద్రాం ప్రభాసాం యశసా జ్వలన్తీం శ్రియం లోకే దేవ
జుష్టా ముదారామ్। తాం పద్మినీమీం శరణమహం
ప్రపద్యే ఽ(అ)లక్ష్మీర్మే నశ్యతాం త్వాం వృణే॥

05. శ్రీదేవి చంద్రునివలె సముజ్వలమైనది, తన కీర్తి చంద్రునివలె దేదీప్యమానంగా ప్రకాశించునది, దేవతలచే పూజింపబడునది, దయా స్వరూపిణి, పద్మములో వసించునది, మోక్షస్వరూపిణి అయిన శ్రీ మహాలక్ష్మిని శరణుజొచ్చుచున్నాను. నా దారిద్ర్యము నశించాలని నిన్ను అర్థిస్తున్నాను.

06. ఆదిత్య వర్ణే తపసోఽధి జాతో,
వనస్పతి స్తవ వృక్షోఽథ బిల్వః। తస్య ఫలాని తపసానుదన్తు,
మా యాన్తరాయాశ్చ బాహ్యా అలక్ష్మీః॥

06. సూర్యుని ప్రకాశం కలదానా! వనానికి అధిపతియై బిల్వవృక్షం నీ తపోమహిమచే ఉద్భవించింది. దాని ఫలాలు నా తపస్సును ఉత్తేజితం చేసి, అజ్ఞానమైన లోపలి ఆటంకాన్ని అమంగళకరమైన బాహ్య ఆటంకాన్ని నాశనం చేయుగాక.

07. ఉపైతు మాం దేవసఖః కీర్తిశ్చ మణినా సహ।
ప్రాదుర్భూతోఽస్మి రాష్ట్రేఽస్మిన్ కీర్తిమృద్ధిం దదాతు మే॥

07. దేవతలకు మిత్రుడు (కుబేరుడు), నాపై కీర్తిని మరియు ఐశ్వర్యాలను కురిపించుగాక. నేను ఈ దేశములో జన్మించాను. నాకు మరియు ఈ దేశమునకు కీర్తిని, ఐశ్వర్యాన్ని ప్రసాదించుగాక!

08. క్షుత్పిపాసామలాం జ్యేష్ఠా మలక్ష్మీ ర్నాశయామ్యహమ్।
అభూతిమసమృద్ధిం చ సర్వా న్నిర్ణుద మే గృహాత్॥

08. శ్రీదేవి కంటే ముందు జన్మించినది, ఆకలి దప్పికలతో కృశింపచేయునది, అభాగ్యాన్ని అసమృద్ధిత్వానికి చిహ్నమైన అలక్ష్మిని నేను నాశనము చేయు దలచుకున్నాను. నీవు దయచేసి వీటిని నా గృహము నుండి నిర్మూలించు.

09. గన్ధద్వారాం దురాధర్షా న్నిత్యపుష్టాం కరీషిణీమ్।
ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్॥
(శ్రీ ర్మే భజతు అలక్ష్మీర్మే నశ్యతు)

09. సుగంధానికి అలవాలమైనది, జయింపవీలుకానిది, సదా పుష్కలమైన పాడి మరియు పశు సంపదలకు చిహ్నంగా నిలుచునది, దేవతా గజములచే పూజింపబడునది, సకల జీవరాశులను పాలించునదైన శ్రీదేవిని నేను ప్రార్థిస్తున్నాను.

10. మనసః కామమాకూతిం వాచః సత్యమశీమహి!
పశూనాం రూప మన్నస్య మయి శ్రీః శ్రయతాం యశః॥

10. మనస్సులో పుట్టే కోరికలు సంపూర్ణమగుగాక, నా ఆలోచనలు ఆచరణ యోగ్యముగాక, నా వాక్కు సత్యమునే కలిగి యుండుగాక, పశువులనుంచి లభించిన ఆహార పదార్థలచేత కలిగే ఆనందం మాకు అభించుగాక! నాలో సంపద మరియు కీర్తి నిలుచుగాక!

11. కర్దమేన ప్రజా భూతా మయి సంభవ కర్దమ।
శ్రియం వాసయమే కులే మాతరం పద్మమాలినీమ్॥

11. కర్దమ అనెడి మహర్షి లక్ష్మీ పుత్రుడు బహు భాగ్యవంతుడు. ఓ కర్దమా! దయవుంచి నాలో నివసించు. తామరపువ్వుల మాలను ధరించిన ఆ మాత(మహాలక్ష్మి) నా కులమున(భూమిపై) వసించుగాక.

12. ఆపః సృజన్తు స్నిగ్ధాని చిక్లీత వస మే గృహే।
నిచ దేవీం మాతర(గ్గ్)ం శ్రియం వాసయ మే కులే॥

12. నీరు మంచి ఆహార పదార్థాలను ఉత్పన్నం చేయుగాక. ఓ చిక్లీతా! నా గృహమున వసించుగాక. జగన్మాత అయిన శ్రీదేవి నా కులమున (భూమిపై) నివసించుగాక.

13. ఆర్ద్రాం యః కరిణీం యష్టిం పిఙ్గళాం పద్మమాలినీమ్।
చన్ద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆ వహ ॥

13. ఓ అగ్నిదేవా! కరుణాపూరిత మనస్సుగలదీ, కరమున పద్మమును ధరించినది, శ్రేయోదాయకమైనది, బంగారు వన్నెకలది, బంగారుమయమైనది, పద్మమాలను ధరించినది, చంద్రుని పోలినదైన శ్రీమహాలక్ష్మిని నాకై ఆహ్వానించుగాక.

14. ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం సువర్ణాం హేమమాలినీమ్।
సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆ వహ॥

14. ఓ అగ్నిదేవా! కరుణాపూరిత హృదయముకలది, చేతిలో దండాన్ని ధరించినది, సూర్యునివలె జగత్తును ప్రకాశింప చేయునది, బంగారమువలె ప్రకాశించునది, బంగారు హారాలను ధరించినది, బంగారుమయమైనదైన శ్రీమహాలక్ష్మిని నాకై ఆహ్వానించుము.

15. తాం మ ఆవహ జాతవేదో లక్షీమనపగామినీమ్।
యస్యాం హిరణ్యం ప్రభూతం గావో దాస్యోఽశ్వాన్విన్దేయం పురుషానహమ్॥

15. ఓ అగ్నిదేవా! ఎవరివలన నేను అపరిమితమైన బంగారము, ఆవులు, గుర్రాలు, సేవకులు మరియు బందువులను ప్రాప్తించుకుంటానో, ఆ మహాలక్ష్మిని నా నిమిత్తం ఆహ్వానించుము. ఆ దేవి నన్ను విడిపోకుండా చూడుము.

– – – × – – –

ఫలశ్రుతిః

01. యః శుచిః ప్రయతో భూత్వా
జుహుయా దాజ్యమన్వహమ్।
శ్రియః పఞ్చదశర్చం చ శ్రీకామః సతతం జపేత్॥

01. ఎవరు లక్ష్మీదేవి కృపాకటాక్షార్థం ప్రార్థిస్తున్నారో వారు శుచిగా, ఇంద్రియాలు నిగ్రహించిన వారిగా ఉంటూ ప్రతిరోజు నేతితో హోమం చేయాలి. పైన తెలిపిన లక్ష్మీదేవి యొక్క పదిహేను మంత్రాలను సదా జపిస్తూ ఉండాలి.

02. ఆనన్దః కర్దమశ్చైవ చిక్లీత ఇతి విశ్రుతాః।
ఋషయస్తే త్రయంః పుత్రాః(ప్రోక్తాః)
స్వయం శ్రీదేవి దేవతా॥

02. సుప్రసిద్ధులూ, ఋషులూ అయిన ఆనందుడు, కర్ధముడు, చిక్లీతుడు ద్రష్టలు (దర్శించినవారు), మహాలక్ష్మియే దేవత.

03. పద్మాసనే పద్మ ఊ(ఉ)రు పద్మాక్షీ పద్మ సంభవే।
త్వం మాం భజస్వ పద్మాక్షీ యేన సౌఖ్యం లభామ్యహమ్॥

03. పద్మమువంటి ముఖము కలదాన, పద్మము వంటి ఊరువులూ, పద్మము వంటి కన్నులూ కలదానా, పద్మము నుండి ఉద్భవించినదానా, నేను దేని వలన సంతృప్తినొందుతానో దాన్ని నువ్వు నాకు అనుగ్రహించు.

04. అశ్వదాయీ చ గోదాయి ధన దాయి మహాధనే।
ధనం మే జుషతాం దేవి(వీ) సర్వ కామార్థ సిద్ధయే॥

04. గుర్రాలను ప్రసాదించుదానా, గోవులను ప్రసాదించుదానా, సంపదలను ప్రసాదించుదానా, ధనానికి అధిదేవత అయిన మహాలక్ష్మి! అభీష్టాలన్నీ నెరవేరేటప్పుడు కలిగే సుఖాన్ని ఇచ్చే సంపదను నాకు ప్రసాదించు.

05. పుత్ర పౌత్ర ధనం ధాన్యం హస్త శ్వా జావి గోరథమ్।
ప్రజానాం భవసి మాత ఆయుష్మన్తం కరోతు మామ్॥

05. పుత్రులు, పౌత్రులు, ధనధాన్యాలు, ఏనుగులు, గుర్రాలు ఇత్యాదులు, గోవులు, రథాలు సకలం ప్రసాదించు, జనులకు నువ్వు తల్లిగా భాసిస్తున్నావు. నన్ను ఆయుష్మంతునిగా ఒనరించాలి.

06. చంద్రాభాం లక్ష్మీమీశానాం సూర్యాభాం శ్రియమీశ్వరీమ్।
చంద్ర సూర్యాగ్ని సర్వాభాం శ్రీమహాలక్ష్మీ ముపాస్మహే॥

06. చంద్రునిలా ఆహ్లాదంగా ప్రకాశిస్తూన్నదీ, దేవతల శక్తిగా విరాజిల్లుతూన్నదీ, సూర్యునిలా తేజస్సుతో ప్రకాశిస్తూన్నదీ, శ్రీదేవీ, ఈశ్వరీ, సూర్యచంద్రాగ్నుల యొక్క తేజస్సుకలదైన శ్రీమహాలక్ష్మిని ఆరాధిస్తున్నాను.

07. ధనమగ్నిర్ధనం వాయుర్ధనం సూర్యోధనం వసుః।
ధనమింద్రో బృహస్పతిర్వరు(ణో)ణం ధనమశ్ను తే॥

07. అగ్నిదేవుడూ, వాయుదేవుడూ, సూర్యభగవానుడు, అష్టవసువులూ, దేవేంద్రుడూ, దేవగురువైన బృహస్పతీ, వరుణ దేవుడూ తమ తమ సంపదలను నీ కృపతో అనుభవిస్తున్నారు.

08. వైనతేయ సోమం పిబ సోమం పిబతు వృత్రహా।
సోమం ధనస్య సోమినో మహ్యం దదాతు సోమిని॥

08. ఓ గరుత్మంతుడా! సోమరసం గ్రోలు, వృత్రాసురుని సంహరించిన ఇంద్రుడు సోమరసం గ్రోలనీ, సోమయాగం నిర్వర్తింప ఆశిస్తూన్న నాకు పుష్కలంగా ధనాన్ని ప్రసాదించనీ.

09. న క్రోధో న చ మాత్సర్యం న లోభో నాశుభా మతిః।
భవన్తి కృతపుణ్యానాం భక్తానాం శ్రీ సూక్తం జపేత్సదా॥

09. పుణ్యం చేసిన భక్తులకు కోపం రాదు, మాత్సర్యం ఉండదు. లోభం నశిస్తుంది. దుర్బుద్ధి పుట్టదు. భక్తిని పొందగోరువారు శ్రీసూక్తాన్ని సదా జపం చేయాలి.

10. వర్షన్తు తే విభావరి దివో అభ్రస్య విద్యుతః।
రోహన్తు సర్వబీజాన్య వ బ్రహ్మ ద్విషో జహి॥

10. నీ కృపతో విద్యుల్లతాయుక్తాలైన మేఘాలు రేయింబవళ్ళు వర్షించనీ! విత్తనాలు యావత్తు చక్కగా మొలకెత్తి ఏపుగా పెరుగనీ! భగవంతుని నిందించేవారిని విడిచిపెట్టుము.

11. పద్మప్రియే పద్మిని పద్మహస్తే పద్మాలయే పద్మ
దళాయతాక్షి! విశ్వప్రియే విష్ణుమనోఽనుకూలే
త్వత్పాదపద్మం మయిసన్నిధత్స్వ॥

11. పద్మమంటే ఇష్టపడేదానా, పద్మకుమారీ, పద్మాన్ని చేత ధరించినదానా, పద్మనివాసినీ, తామర రేకులవంటి విశాలమైన కన్నులు కలదానా, లోకానికి ప్రియమైనదానా, విష్ణువు మనస్సుకు అనుకూలురాలైనదానా, నీ పాదపద్మాలను నాపై మోపి నన్ను అనుగ్రహించు.

12. యా సా పద్మాసనస్థా విపులకటితటీ పద్మపత్రాయతాక్షీ।
గంభీరా వర్తనాభిః స్తనభర నమితా శుభ్ర వస్త్రోత్తరీయా॥
13. లక్ష్మీర్దివ్యై ర్గజేంద్రై ర్మణిగణ ఖచితై స్స్నాపితా హేమ
కుంభైః। నిత్యం సా పద్మహస్తా మమ వసతు గృహే
సర్వమాఙ్గళ్యయుక్తా॥

12,13. ఎవరు పద్మం మీద ఆసీనురాలై ఉన్నదో, విస్తారమైన (కటి (నడుము) పిరుదులు గల వారెవరో, తామర రేకుల వంటి నేత్రాలు గలది, నీటి సుడిగుండమువలె లోతైన నాభి గలది, స్తనాల భారంతో వంగివున్నది, స్వచ్ఛమైన వస్త్రములు, ఉత్తరీయమును ధరించినది, రత్నాలు పొదిగిన బంగారు కలశాల జలంతో దేవలోకంలోని శ్రేష్ఠతను గజరాజులచే అభిషేకింపబడుచున్నది. పద్మాన్ని చేత ధరించినది, సర్వమంగళ (సమస్త శుభములతో కూడియుండును (భక్తులగు వారి ననుగ్రహించును). స్వరూపిణియైనటువంటి మహాలక్ష్మి నా గృహములో సదా నివసించనీ. (స్థిరముగనుండుటకు, అనుగ్రహించుటకు ప్రార్థించెదను.)

14. లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగధామేశ్వరీమ్।
దాసీభూత సమస్త దేవ వనితాం లోకైక దీపాంకురామ్॥

15. శ్రీమన్మన్ద కటాక్ష లబ్ధ విభవ బ్రహ్మేంద్ర గఙ్గాధరామ్।
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుంద ప్రియామ్॥

14,15. భాగ్యానికి ఆలవాలమైనదీ, క్షీరసముద్రరాజు కుమార్తె, వైకుంఠమునకు ఈశ్వరి. శ్రీరంగంలో వెలసిన దేవీ, దేవలోక స్త్రీలనందరినీ దాసీజనంగా చేసుకొన్నదీ, లోకానికి ఏకైక దీపంగా భాసిస్తూన్నదీ, ఎవరి మృదల కటాక్షంతో బ్రహ్మ ఇంద్రుడు గంగాధరుడు వైభవం సంతరించుకొన్నారో, మూడు లోకాలను తన కుటుంబంగా చేసుకొన్నదీ, తామర కొలనులో ఉద్భవించినదీ, మహావిష్ణువుకు ప్రియాతి ప్రియమైన నీకు నమస్కారం చేస్తున్నాను.

16. సి(శు)ద్ధలక్ష్మీ ర్మోక్ష లక్ష్మీ ర్జయలక్ష్మీ స్సరస్వతీ!
శ్రీ(ర్ల)లక్ష్మీ ర్వరలక్ష్మీ శ్చ ప్రసన్నా మమ సర్వదా॥

16. సిద్ధలక్ష్మిగాను, ముక్తిని అనుగ్రహించగల మోక్ష (స్వర్గ-ముక్తి-భుక్తి) లక్ష్మిగాను, విజయాన్ని సిద్ధింపచేసే జయలక్ష్మిగాను, విద్యను ప్రసాదించే వాగ్దేవిగాను,

సంపదలిచ్చే శ్రీదేవిగాను, వరాలు ప్రసాదించగల వరలక్ష్మిగాను విరాజిల్లుతూన్న నువ్వు సదా నాకు ప్రసన్నురాలువు.

17. పరాంకుశౌ పాశమభీతిముద్రాం కరైర్వహన్తీం
కమలాసనస్థామ్।
బాలార్క కోటి ప్రతిభాం త్రిణేత్రాం భజేఽహమంబాం
జగదీశ్వరీంతామ్॥

17. పర అభయ ముద్రలు చేత దాల్చినదీ, పాశ అంకుశాలను చేత ధరించినదీ, పద్మనివాసినీ, కోటి బాల సూర్యుల ప్రకాశం కలదీ, మూడు కన్నులు కలదీ, ఆదిశక్తి, జగదీశ్వరీ అయిన ఆమెను నేను స్తుతిస్తాను.
(జగదీశ్వరియగు శ్రీలక్ష్మీదేవి తన రెండు చేతులందు పాశమును, అంకుశమును ధరించి యుండును. తక్కిన రెండు చేతులలో ఒకటి వరముద్రతోను రెండవది అభయముద్రతోను ఒప్పుచుండును. ఆమె కమలమునందు కూర్చుండును. కోటి బాలసూర్యుల కాంతివంటి అనంతకాంతిగలది. ఆమెకు మూడు నేత్రములు. అట్టి అంబను నేను భజింతును.)

18. సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే।
శరణ్యే త్ర్యంబకే దేవి! నారయణి నమోఽస్తుతే॥
(శ్రీదేవి సర్వమంగళ స్వరూపము కలది. ఆమె శివా (శ్రీమాత శ్రీలక్ష్మి, శ్రీసరస్వతీ ఉమాస్వరూపిణి). కాన ఇట శివా (పరమేశ్వరి) యనబడెను. ఆమె సర్వప్రయోజనములను సాధించగలది. ఆమె (నారాయణుని సోదరియని కలదు) త్రినేత్రములుకలది (లేక త్ర్యంబకుడగు శివుని భార్య) అట్టి జగదీశ్వరిని శరణము పొందుదును.)

19. (శ్రియై జాతః శ్రియ ఆనిర్యాయ శ్రియం వయో జనితృభ్యో దధాతు। శ్రియం వసానా అమృతత్వమాయన్(న్) (భవంతి)భజన్తి సద్య స్సమిధా మి(వి)త ధ్యూన్॥

20. శ్రియ ఏవైనం తచ్ఛ్రియామాదధాతి। సన్తతమృచా వషట్కృత్యం సన్ధత్తం సంధీయతే ప్రజయా పశుభిః॥ య ఏవం వేద॥)

18,19,20. మంగళాలకల్లా మంగళకరమైన దానవు, మంగళం ప్రసాదించే దానవు, సకల శుభాలను సాదించి ఇచ్చేదానవు, శరణు పొందడానికి యుక్తమైన దానవు, మూడు కన్నులున్న దానవు అయిన దేవీ! నీకు నమస్కారము.

21. మహాదేవ్యైచ విద్మహే విష్ణుప(త్న్యై)త్నీ చ ధీమహి
తన్నో లక్ష్మీః ప్రచోదయాత్॥

21. మహాలక్ష్మిని భావన చేద్దాం మరియు విష్ణుపత్నియైన ఆమెను అందుకై ధ్యానిద్దాం. ఆ లక్ష్మిదేవి మనకు ప్రేరణ నిచ్చుగాక.

22. సక్తుమివతితఉనాపునంతో యత్రధీరా మనసా వాచమక్రత। అత్రాసఖా యస్సఖ్యాని జానతే భద్రైషాం లక్ష్మీర్నిహితాధివాచి॥

23. ప్రణోదేవీ సరస్వతీ వాజేభిర్వాజినీవతీ ధీనామవిత్ర్యవతు॥

24. గౌరీ మిమాయ సలిలాని తక్షత్యేకపదీ ద్విపదీ సా చతుష్పదీ। అష్టాపదీ నవపదీ బభూవుషీ సహస్రాక్షరా పరమే వ్యోమన్॥

25. శ్రీర్వర్చస్వమాయుష్యమారోగ్యమావీధాత్ పవమానం మహీయతే। ధాన్యం ధనం పశుం బహుపుత్రలాభం శతసంవత్సరం దీర్ఘమాయుః

// ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః // ఇతి శ్రీ సూక్తమ్ //

ఓం హ్రైం ధీమహి సత్యాత్మనే కవచాయహుం
(కుడిచేతివ్రేళ్ళతో ఎడమభుజమును ఎడమచేతివ్రేళ్ళతో కుడిభుజమును తాకవలెను)

ఓం హ్రౌం ధియో యోనః జ్ఞానాత్మనే నేత్రత్రయాయ వౌషట్
(కన్నులను తాక వలెను)

ఓం హ్రః ప్రచోదయాత్ సర్వాత్మనే అస్త్రాయఫట్
(కుడిచేతిని శిరస్సు చుట్టును త్రిప్పి, ఎడమచేతిలో కొట్టి శబ్దము చేయవలెను)

– భూర్భువస్సువరోమితి దిగ్బంధః ॥ ధ్యానమ్ ॥

వందే లక్ష్మీం పరమశివమయీం, తప్త జాంబూ నదాభాం
తేజో రూపాం కనకవసనాం సర్వభూషోజ్జ్వలాంగీం
బీజాపూరం కనకకలశం హేమపద్మం దధానా మాద్యాం
శక్తిం సకలజననీం విష్ణు వామాంక సంస్థాం॥

(లమిత్యాది పంచోపచారాన్ కుర్యాత్)

పంచన్యాస పూజా.

ఓం లం పృధివీతత్వాత్మనే గంధం సమర్పయామి
ఓం అం ఆకాశతత్వాత్మనే పుష్పం సమర్పయామి
ఓం యం వాయుతత్వాత్మనే ధూప మాఘ్రాపయామి
ఓం రం తేజస్తత్వాత్మనే దీపం దర్శయామి
ఓం వం అమృత తత్వాత్మనే అమృత నైవేద్యం సమర్పయామి
ఓం సం సర్వాత్మనే సర్వోపచార పూజా స్సమర్పయామి

ఋషి రువాచ:–

01. భూయః శృణు మహాభాగ దేవీ మాహాత్మ్య ముత్తమం।
అథాంజలిం సమాధాయ హరిః ప్రో వాఽచ విశ్వకృత్॥

విష్ణు రువాచ:–

02. చరాంచరేశాం (పరాంపరేశాం) జగతాధి భూతాం,
పరాం వరేణ్యాం వరదాం వరిష్ఠామ్।
పరేశ్వరీం (తాం విబుధైః) బహువాగ్భిః ప్రగీతాం,
త్వాం సర్వ యోనిం శరణం ప్రపద్యే॥

03. శ్రియం సమస్తైర (ర్ని) ధివాసభూతాం, శ్రీమహాలక్ష్మీం ధరణీం ధారాణామ్।
అనాదిమాదిం పరమార్ధరూపాం త్వా యోనిం శరణం ప్రపద్యే॥
04. ఏకామనేకాం వివిధాం సుకార్యాం సకారణాం కారణరూ(సదసద్రూ) పిణీంచ।
కళ్యాణరూపాం చ శివాం శివప్రదాం త్వాం విశ్వయోనిం శరణం ప్రపద్యే॥
05. సర్వాశ్రయాం సర్వజగన్నివాసాం శ్రీమహాలక్ష్మీ మనాది దేవీం।
శక్తిస్వరూపాంచ శివస్వరూపాం తాం యోనిం శరణం ప్రపద్యే॥
06. కామాభిధాం శ్రీమధీవాస భూతాం, హ్రీంరూపిణీం మన్మథ బీజయుక్తామ్।
కళాఢ్య బీజాం పరమార్ధ సంజ్ఞాం, రమాం విశాలాం కమలాధివాసామ్॥
07. వైశ్వానర శ్రీసహితేన దేవీం శ్రీమంత్ర రాజేన విరాజ మానామ్।
సర్వార్ధదాత్రీం పరమాం పవిత్రాం, త్వాం సర్వ యోనిం శరణం ప్రపద్యే॥

శ్రీమహాలక్ష్మీ మహాయంత్ర స్వరూపము

08. త్రికోణ సంచార యుగ ప్రభూతాం(ప్రభావాం)
షట్కోణమి శ్రాంద్విదశారసంయుతాం।
అష్టార చక్రాధి నివాసభూతాం, త్వాం సర్వయోనిం శరణం ప్రపద్యే॥
09. పునర్ధశార ద్వితయేన సంయుతాం, ద్విపంచ కోణాంకిత భూగృహాం చ
యత్రాధివాసా మధి యంత్రరూపాం, త్వాం సర్వయోనిం శరణం ప్రపద్యే॥
10. సంభావితాం సర్వ(సురైర)దా ధ్యాన గమ్యాం సర్వస్వరూపామతి సర్వసేవ్యాం।
సర్వాక్షర న్యాసవశాం వరిష్టాం త్వా సర్వయోనిం శరణం ప్రపద్యే॥
11 సృష్టిస్థితి ప్రళయాద్యైశ్చ బీజై, ర్న్యాసం నిధాయ ప్రజపంతియేత్వాం।
త ఏవ రాజేంద్ర నిఘృష్టపాపావిద్యాధరా (ఏవ) ణాం చ యశో లభంతే॥
12. ప్రపూజ్య యంత్రం విధినా మహేశీ న్యాసైశ్చపూతా చరమైస్సుభాగ్యాః॥
జపంతియే త్వాం వివిదార్ధ ధాత్రీం త ఏవ ధన్యాః కులమార్గ నిష్ఠాః॥
13. జానంతి యే పశవస్తే కుపాపా బ్రహ్మాదిగీతం మహిమానం మహేశి।
కేచి న్మహాంతో నిజధర్మ లాభా జానంతితే దేవి పరంసుధామ॥
14. విధాయకుండంవిధినాస్థండిలంవా సౌగంధిహూమం సకలం చ కుర్వతే।
తత్తోషణా జ్యాయతే భాగ్యతంత్రం తేషాంసురేశైరపి దూరగమ్యమ్॥

15. పునస్స్తువంతి ప్రయతాశ్చ దేవీంస్తోత్రై రుధారైః కులయోగయుక్తాః।
త ఏవ ధన్యాః పరమార్ధ భాజో, భోగశ్చ యోక్షశ్చ కులే ఽస్తితేషామ్॥

ఋషిరువాచ:–

16. ఇతిస్తుత్య వసానేన మహాలక్ష్మీం ద దర్శసః।
చతుర్భుజాం త్రినయనాం మహిషాసురఘాతినీం॥

17. అథ శ్రీ మహాలక్ష్మీః ప్రసన్నాస్తుతి గౌరవాత్।
ఉవాచస్మిత శోభాఢ్యా నారాయణ మజంవిభుమ్॥

శ్రీదేవ్యువాచ:–

18. వరం వరయ దేవేశ నారాయణ సనాతన।
దాస్యా మ్యదాతవ్య మపి తవ భక్త్యా వశీకృతా

శ్రీహరి రువాచ:–

19. మాతః పరమ కళ్యాణి మహాలక్ష్మి వరప్రదే।
కులాచారే మనోమే ఽస్తు దృఢంతే కృపయా శివే॥

20. తవసూక్తం తు సఫలం భవతు ప్రీతికారకమ్।

శ్రీదేవ్యువాచ:–

ఏవమస్తు మహాభాగ నారాయణ సనాతనా॥

21. సూక్తమేత ద్వినా యస్తు పఠ తే సప్తశతీం నరః।
స యాస్యతి మహా ఘోరం నరకం దారుణం బిలమ్॥

22. లభ్యతే పరమం శాపం మమ కోప విఘూర్ణితః।
లక్ష్మీసూక్తం వినాసప్తశతీ స్తోత్రం న సిద్ధ్యతి॥

ఋషిరువాచ:–

23. ఏవ ముక్త్వావచో దేవీ తూష్ణీ మాసీ న్నృపోత్తమ।
తతోఽజలిం సమాధాయ శివోత్ర ముదయా యుతః

24. తుష్టావ వాగ్భి ర్దివ్యాభి ర్మహాకాళీం మహేశ్వరః
స్తుతిభి ర్లోకవాణీభి ర్లోకనాం హిత కామ్యయా॥

శ్రీ మహాలక్ష్మి సూక్తం సమాప్తమ్.



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)